# బలహీనతలను సొమ్ము చేసుకునేందుకు సర్వేలు

**ప్రచార కార్యక్రమాలు, పొలిటికల్ వ్యూహాలు అందిస్తామని భరోసా**

**జనాల్లో తమకున్న అనుకూల ప్రతికూల పరిస్థితులను తెలుపుతామని హామీ**

**గతంలో జాతీయ నాయకుల గెలుపుకు కృషి చేసినట్లు చెప్పే ప్రయత్నం**

**కోవర్టు నాయకులకంటే సర్వేసంస్థలే మేలని నమ్ముతున్న పలువురు నేతలు**

**ఎన్నికలు ముగిసేవరకు తమకోసమే పనిచేయాలని అడ్వాన్సులు**



హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త: అన్నా పక్కాగా నీదే గెలుపు.. ఆలోచించవద్దు.. మనవాళ్లు చేసిన సర్వేలో ఇదే తేలింది. ప్రధాన పార్టీనుంచి సీటువస్తుందని గంపెడాశలు పెట్టుకున్న నాయకుడితో చోటా నేత.. సార్ మీపై నియోజకవర్గంలో కాస్త వ్యతిరేకత ఉంది. దాన్ని సరిచేసి బయటపడేసే బాధ్యత మాది. మన కుర్రాళ్లను రంగంలోకి దించి ఎప్పటికప్పుడు సర్వే చేయిస్తాం..మీగురించి సానుకూలంగా ప్రచారం చేస్తాం. కాకపోతే కాస్త ఎక్కువ పైసలు ఖర్చవుతాయి. ఆర్థికంగా బలమైన అభ్యర్థి ఎదుట ఓసర్వే సంస్థ ప్రతినిధులు ఉంచిన ప్రతిపాదనలు. గ్రేటర్‌లో ఎన్నికల ప్రచారం షురూ అవుతుంది. ఇప్పటికే సీట్లు ఖరారైన అభ్యర్థులకు తమ ప్రత్యర్థి ఎవరనేది ఖరారు కాకపోవడంతో ఎలా ప్రచారం చేయాలనే కొత్తబెంగ పట్టుకుంది. గతానికి భిన్నంగా రాజకీయ పరిస్థితులు మారడం.. సమీకరణాల్లోనూ తేడాలు కనిపిస్తుండటంతో ఎవరికి వారు విజయం కోసం నిశబ్దయుద్ధమే చేస్తున్నట్లు ఓప్రధాన పార్టీ అభ్యర్థి వివరించారు. పార్టీని చూసి ఓటేస్తారా.. అభ్యర్థిని బట్టి గెలుపుగుర్రాలు ఎక్కిస్తారా అనే అనుమానం అన్ని పార్టీల అభ్యర్థులను వెంటాడుతుంది. గెలుపుకోసం మల్లగుల్లాలు పడుతున్న అభ్యర్థుల బలహీనతలను సొమ్ము చేసుకునేందుకు సర్వేలు చేసేవారు రంగంలోకి దిగారు. శాస్త్రీయంగా తాము జరిపే సర్వే ఆధారంగా వందశాతం విజయం ఎవరిని వరిస్తుందనే అంచనా వేస్తున్నామంటూ ఊదరగొడుతున్నారు. పైగా జాతీయ రాజకీయాల్లో కీలకమైన నేతల పేర్లు, వారు పోటీ చేసి నెగ్గిన నియోజకవర్గాల పరిస్థితిని వివరించి నమ్మకం కలిగించే పనిలో పడ్డారు. రాజకీయంగా కాస్తో కూస్తో పరిజ్ఞానం ఉన్నవారు సర్వే సంస్థలను నెలకొల్పుతున్నారు. నగర శివార్లలోని ఇద్దరు నేతలు ఇప్పటికే రెండు పర్యాయాలు సర్వేలు చేయించి ..గెలుపమాదే అనే ధీమాకు వచ్చినట్ల సమాచారం. నగరంలోని ఓ ముఖ్యనేత తన బలాలు, బలహీనతలు తెలుసుకునేందుకు దాదాపు 10లక్షలు కుమ్మరించి సర్వే చేయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా ఎన్నికల సీజన్‌ను సాధ్యమైనంతవరకు సద్వినియోగం చేసుకునేందుకు సర్వేసంస్థలు ప్రధాన పార్టీల అభ్యర్థుల వద్దకు క్యూ కడుతున్నాయి.

**కోవర్టులెవరో కనుక్కోండి..** గ్రేటర్‌లో ఓకీలక నేత. పార్టీ మళ్లీసీటు ఇచ్చింది. కానీ ఏమూలనో భయం.. గత ఎన్నికల్లో నెగ్గినంత తేలికగా మెజార్టీ సాధించగలనా అనే ఆందోళన. పైగా ఈమధ్యలోనే కొందరు కోవర్టులుగా మారి తమ రహస్యాలు ఇతరకులకు చేరవేస్తున్నారన్న బెంగపట్టుకుంది. గత ఎన్నికల్లో తనవల్ల ఇబ్బంది పడ్డగల్లీ నాయకులు తనను ఓడించేందుకు సిద్ధమైనట్లు సమాచారం అందడంతో ఈవిషయమైనా మాట్లాడాలంటే ఆచీతూచీ వ్యవహరిస్తున్నారు. ఇటీవల తాను నియమించుకున్న సర్వే సంస్థల ద్వారా తనకు అనుమానం ఉన్నవ్యక్తుల కదలికపై నిఘా పెట్టాలని సూచించారు.

**సెంటిమెంట్ మరీ..** గతంలో ఫలానా నాయకుడు ఆస్వామీజీ వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నాడు. అందరూ అతడు ఓడిపోతాడని భావిస్తే భారీ మెజార్టీతో గెలిచాడు. ఎట్లాగైనా మనం కూడా ఆయన ఆశీస్సులు తీసుకుందాం..ఇటీవల బిఆర్ఎస్ టికెట్ పొందిన అభ్యర్థి అనుచరుడి ఉచిత సలహా ఇది. ఎన్నికల వేళ సెంటిమెంట్‌కు ఇచ్చే గౌరవం వేరు. ఎవరికి వారు తాము గతంలో ఆచరించిన పద్దతులను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. తమ పరిస్థితిని అంచనా వేసేందుకు ఏమైనా తేడాలుంటే సరిదిద్దేందుకు సర్వేసంస్థలు, స్వామీజీలను ఆశ్రయిస్తున్నారు.



# హైదరాబాద్ వార్త

## స్టీల్‌బ్రిడ్జ్‌కు ఇరువైపులా మొక్కలు



మొక్కలు నాటుతున్న రోనాల్డ్ రాజ్, ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త: ఇందిరాపార్కు నుంచి విఎస్టీ వరకు రూ.450కోట్లతో నిర్మించిన స్టీల్‌బ్రిడ్జ్‌కు ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోజ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, జిహెచ్ఎంసి డిఎంసి తిప్పర్తి యాదయ్య, ప్రవీణ్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణవేణికి జమునా రమణారావు జీవితసాఫల్య పురస్కారం

చిక్కడపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్తం అలనాటి సినీనటి, నిర్మాత కృష్ణవేణికి ప్రముఖ నటి జమునా రమణారావు జీవిత సాఫల్య పురస్కారం బహుకరించబోతున్నట్లు వంశీసంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు వివరించారు. జమున కుమార్తె స్రవంతి జూలూరీ, మనుమడు అనీష్‌తో కలిసి వంశీ రామరాజు వివరాలు వెల్లడించారు. వయస్సు రీత్యా కృష్ణవేణి బహిరంగ సభలకురాలేనందున ఈనెల 27న ఫిల్మ్‌నగర్‌లోని ఆమె స్వగృహంలో ఈ పురస్కారాన్ని అందిస్తున్నామన్నారు.

## మనబస్తీ-మనబడి పనులు సత్వరమే పూర్తిచేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**



అంగన్వాడీ సెంటర్‌లో కలెక్టర్‌కు గులాబిపూలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న చిన్నారులు

హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన మనబస్తీ -మనబడి కార్యక్రమంలో జరగుతున్న పనులను సత్వరమే పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శనివారం మనబస్తీ మనబడి కార్యక్రమంలో జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకునేందుకు ముస్తాయిద్‌పుర బాలుర ఉన్నత పాఠశాల నాంపల్లి, బజార్‌ఘాట్‌లోని ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ జరు గుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని, మొక్కలను పెంచాలని అలా చేస్తే పాఠశాలలు మోడల్ పాఠశాలలుగా తయారువుతాయన్నారు. దీంతో ఇప్పుడున్న విద్యార్థులకంటే ఎక్కువగా విద్యార్థులు చేరుతారన్నారు. అలాగే స్కూళ్లలో జరుగుతన్న పనులపై ఇంజనీరింగ్ సిబ్బంది, విద్యాశాఖ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. పాఠశాలల ముందు భాగం (ఎలివేషన్)మంచిగా ఉండాలని రంగులువేసేటప్పుడు కలర్ కాంబినేషన్ ఉండేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే అదనపు నిధులు కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడిలోని పిల్లలు, సిబ్బందితో కాసేపు ముచ్చటించారు. ఈకార్యక్రమంలో డిఈఓ రోహిణి, ఇంజనీరింగ్ అధికారులు ,డిప్యూటీ ఈవోలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్తంభంపైన విద్యుత్ కార్మికుడు మృతి




బాబు మృతదేహాన్ని కిందకు దించుతున్న అధికారులు, స్థానికులు

ఫిల్మ్‌నగర్, ఆగస్ట్ 26, ప్రభాతవార్త : కరెంట్ షాక్ కొట్టి స్తంభంపైనే విద్యుత్ కార్మికుడు మృతి చెందిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణానగర్, కమలాపురి కాలనీలో కరెంట్ స్తంభం మరమ్మతులకు గురైంది. కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబు అనే విద్యుత్ కార్మికుడు కరెంట్ పోల్ పైకి ఎక్కి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో కరెంట్ పోల్‌పైనే మృతి చెందాడు. స్తంభంపై వేలాడుతూ ఉన్న అతని మృతదేహాన్ని చూసి స్థానికులు భయభ్రాంతులకు గురై, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. కమలాపురి కాలనీకి విద్యుత్‌శాఖ అధికారులు చేరుకుని స్తంభం మీది నుంచి బాబు మృతదేహాన్ని కిందకు దించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

యూసఫ్‌గూడ ఆగస్టు 26 ప్రభాతవార్త : మధురానగర్‌లో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన ప్రకారం వివరాలలోకి వెళ్తే బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న దిటికేష్ వర్మ(20) పరీక్షల్లో ఫెయిల్ కావటంతో మనస్థాపంతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

## అతిప్రాచీనమైన భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి

**తెలంగాణ లోకాయుక్త జస్టిస్ సి.వి.రాములు**




48వ అకిలభారత శాస్త్రీయ సంగీత నృత్యపోటీలను ప్రారంభిస్తున్న జస్టిస్ సి.వి.రాములు

నాంపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త : భారతదేశ సంస్కృతి అతి ప్రాచీనమైనది, ఉత్కృష్టమైనదనీ, సంస్కృతిలో శాస్త్రీయ నృత్యాలు, సంగీతం, లలితకలు ఇమిడి ఉన్నాయని, వాటిని కాపాడుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనం దరిపైనా ఉందని తెలంగాణ లోకాయుక్త జస్టిస్ సి.వి.రాములు పిలుపునిచ్చారు. నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో నేటి నుండి వారంరోజుల పాటు జాతీయస్థాయిలో బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో యువిఎల్.ఆనంద అధ్యక్షతన నిర్వహిస్తున్న 48వ అకిలభారత నృత్య సంగీత ప్రదర్శనలు-పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జస్టిస్ విశిష్ట అతిథులు పద్మభూషణ్ డా. స్వప్నసుందరి, భారత్ బయోటెక్ టి.శ్రీనివాస్, జి.వసుంధర, రజిత్ ఆకుల, సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.విజయకుమార్, ఆర్ఎన్.సుధారాణి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించి ఈ సంగీత నృత్య పోటీల్లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా విచ్చన యువకళాకారులను అభినందించి. సమితి కృషిని ప్రశంసించారు. డా. స్వప్నసుందరి ఈ పోటీలు కళాకారుల్లో పోటీస్ఫూర్తిని పెంపొందిస్తాయని, సంగీత నృత్యరీతుల్లో మరింతగా రాణించేందుకు దోహదపడతాయని అన్నారు.

## ఇనాక్ జీవిత కథ ప్రతి దళిత వ్యక్తి విజయగాధ

**తెలంగాణ సాహిత్యఅకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్**



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జూలూరీ గౌరీశంకర్, ఆచార్య కొలకలూరి ఇనాక్, మల్లయ్యభట్టు

చిక్కడపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త: 'మా నాన్న' పేరిట ఆచార్య ఇనాక్ కుమార్తె మధుజ్యోతి రాసిన 'ఇనాక్ జీవిత కథ కష్టాలు-కన్నీళ్ళు' నుంచి ఉన్నతికి చేరిన ప్రతి దళిత వ్యక్తి విజయగాధ అని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరీ గౌరీశంకర్ అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికపై గానసభ నిర్వహణలో ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తెలుగులో రచించిన నాన్న వ్యాస సంపుటిని పారనంది నిర్మల హిందిలోకి అనువదించిన సంపుటి ఆవిష్కరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జూలూరీ గౌరీశంకర్ గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. వాస్తవ సంఘటనలను ఆసక్తి కలిగించే కథనంతో మధుజ్యోతి ఇనాక్ జీవితాన్ని చూపారని అన్నారు. హిందీలో అనువాదం పారనంది నిర్మల మూల సంపుటిలోని కథనానికి భావుకథకు భంగం కలుగకుండా చేశారని అభినందించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్యల కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ తండ్రి జీవితం కథను కుమార్తె 'నాన్న' పేరిట రాయడం వినూత్నం అని, ఆమె స్వయంగా తన అనుభవాలు ఎట్టి కల్పితాలు లేకుండా చెప్పే అవకాశం ఉందన్నారు. హిందీలోకి నిర్మల అనువదించి తనను జాతీయ స్థాయిలో పరిచయం చేసే ప్రయతననం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య భట్టు, కొలకలూరి సుమకిరణ్, తాళ్ళపలి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకెళ్లాలి

**రిటైర్డ్ ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ**



విద్యార్థి నాయకులతో లక్ష్మీనారాయణ

దుండిగల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: విద్యార్థులందరూ లక్ష్య సాధనతో ముందుకెళ్లాలని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి వాసగిరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బోడుప్పల్ లోని పల్లవి మోడల్ స్కూల్లో నిర్వహించిన విద్యార్థి నాయకుల పదవి స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి, విద్యార్థి నాయకులకు బాధ్యతలను అప్పగిస్తూ బ్యాడ్జీలు, సాషేస్‌లను అందజేసి వారితో క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన నాయకులుగా, పాఠశాల పేరు నిలిపే విధంగా బాధ్యతలు నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజం లోని పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సువివరంగా తెలియజేశారు. విద్యార్థులందరూ ఒక లక్ష్యసాధనతో ముందుకెళ్ళాలని తెలిపారు. జీవితంలో పైకి రావాలంటే ఎన్నో ఒడిదుడుకులు తట్టుకోవాలని వాటిని అధిగమిస్తేనే మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చునన్నారు. ఓటమి విజయా నికి తొలిమెట్టు అని, ఓటిమి పాలైనప్పుడు కుంగిపోకుండా అనుభవంగా మలుచుకోవాలని సూచించారు. పాఠశాల చైర్మన్ కొమురయ్య, డైరెక్టర్ సుశీల్‌కుమార్‌లు మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అధునాతన పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తూ విద్యా భోదన అందిస్తుమన్నారు. అదే విధంగా సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులను సత్కరించి, పదవిభాధ్యతలు చేపట్టిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తాం

**ప్రభుత్వవిప్ గాంధీ**



పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

కూకట్‌పల్లి, ఆగస్ట్ 26, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తామని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొ న్నారు. శనివారం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ, కమల ప్రసన్న నగర్, వెంకటేశ్వరనగర్, రామకృష్ణ నగర్ కాలనీలలో 30లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి, పైప్‌లైన్ నిర్మాణ పనులకు ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, జలమండలి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నా మని, పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, కార్పొరేటర్లు మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్‌కు ఒక కిలోమీటర్ చొప్పున భూగర్భడ్రైనేజి పైప్‌లైన్ నిర్మాణ పనులు మంజూ రయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగానే శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషక రమైన విషయమని తెలిపారు. అత్యవసరం ఉన్న చోట నిత్యం పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరించడమే నా ప్రథమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, అధికారులు వెంకటేశ్వర్లు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ముగ్ధమనోహారం కూచిపూడి రంగప్రవేశం



రవీంద్రభారతి, ఆగస్టు 26 ప్రభాతవార్త : ప్రముఖ కూచిపూడి నాట్యపాఠశాల దీపాంజలి ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం రాత్రి ప్రఖ్యాత నాట్యగురువు, సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి శిష్యురాలు, స్వాతిరెడ్డి గోకుల్‌కృష్ణారెడ్డిల తనయ నిధి షర్మిస్తరెడ్డి కూచిపూడి రంగప్రవేశం వివిధ అంశాల అద్భుత ప్రదర్శనతో ముగ్ధమనోహారంగా సాగింది. నిధి తన కూచిపూడి రంగప్రవేశాన్ని దీపికారెడ్డి కొరియోగ్రఫీలో అరభి రాగం ఆదితాళంలో ప్రణవాకారం అంశంతో ప్రారంభించి; సౌరాష్ట్ర రాగం ఆదితాళంలో రామదాసకీర్తన తక్కువేమి మనకు; రాగమాలికరాగం ఆదితాళంలో శివశివ భవభవ శరణం; అన్నమాచార్య కీర్తన చక్కనితల్లికి; చివరిగా ధనశ్రీరాగం ఆదితాళంలో తిల్లానా తదితర అంశాలతో శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శిస్తూ నవరసభరితం నర్తించి విచ్చేసి అశేష కళాప్రియులను, ఔత్సాహిక ప్రేక్షకులను అబ్బురపరిచి మంత్రముగ్ధులను చేసింది. నాట్యగురువు దీపికారెడ్డి నట్టువాంగం; డి.శ్రీనివాస వెంకటశాస్త్రి గాత్రం; కె.రాజగోవాలాచార్య మృదంగం; కె.సాయికుమార్ వయోలిన్; విబిఎస్.మురళి వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డి, గంగుల ప్రతాప్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు నిధిని ఎంతగానో అభినందించి శుభాశీస్సులు అందజేశారు.

## ఫీజుల బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**



విద్యార్థుల మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

ధర్నాచౌక్, ఆగస్టు 26, ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల ఫీజుల బకాయిలు ఐదు వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వేల ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మకుంటోందని, ప్రభుత్వ భూములను అమ్మే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను అమ్మటం ఆపాలని, ప్రభుత్వ భూములలో గురుకులాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని, కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజుల స్కీం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ లక్షరూపాయలు ఇవ్వాలని, లక్ష రూపాయల స్కీంను 15 కులాలకే పరిమితం చేయకుండా 130 బీసీ కులాలకు వర్తింపచేయాలని, దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెలలోగా లక్ష రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. మన పక్క రాష్టంలో ఉన్న విద్యావ్యవస్థను చూసైనా తెలంగాణ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ, కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరిం చాలని, లేనిపక్షం వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేముల రామకృష్ణ, గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, అంజి, నందగోపాల్, ఎర్ర సత్యనారాయణ, పి.సుధాకర్, పగిళ్ల సతీష్, రాజ్ కుమార్, భాస్కర్, ప్రజాపతి, రామ్‌దేవ్, మల్లేశ్ పాల్గొన్నారు.

# డిటిడిసి కొరియర్ బాక్సుల్లో గంజాయి సరఫరా

## ఒడిశా టూ పూణే.. వయా చందానగర్



నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లతో ఏడిసిపి నంద్యాల నర్సింహారెడ్డి

గచ్చిబౌలి, ఆగస్టు 26 ప్రభాతవార్త : ఒడిస్సా నుంచి హైదరాబాద్ చందానగర్ మీదుగా పూనేకు సరికొత్త పద్దతుల్లో గంజాయిని తరలిస్తూ గంజాయి స్మగ్లర్లు సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డారు. ఏకంగా డిటిడిసి కొరియర్ బాక్సుల ద్వారా డ్రై గంజాయిని తరలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఒడిసా ్స నుంచి చందానగర్‌కు కొరియర్ ద్వారా, చందానగర్ నుంచి పూనేకు కారులో తరలించేందుకు స్మగ్లర్లు పథకం వేయగా, పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబందించిన వివరాలు శనివారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో అడిషనల్ డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి వెల్లడించారు. సంగారెడ్డి రాయికోడ్‌కు చెందిన నడారి లింగం(25), సంగారెడ్డి కోహీర్‌కు చెందిన సున్నపు రాజు(29)లు సులభంగా డబ్బు సంపాదించడం కోసం గంజాయి సరఫరా చేసేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఒడిస్సాకు చెందిన చంద్రశేఖర్, మరో డిటిడిసి ఉద్యోగితో కలిసి ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందంలో భాగంగా చంద్రశేఖర్, డిటిడిసి ఉద్యోగితో కలిసి గంజాయి ప్యాకెట్లను డిటిడిసి కొరియర్‌లో చందానగర్‌కు పంపించారు. చందానగర్ డిటిడిసి కొరియర్ కార్యాలయంలో సున్నపు రాజు సదరు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని అక్కడి నుంచి పూనేకు తరలించేందుకు పథకం వేశారు. ఇందులో భాగంగా లింగంతో కలిసి స్విఫ్ట్ డిజైర్ కారు( టిఎస్16 ఎఫ్‌బి9187)లో గంజాయి ప్యాకెట్లను తరలిస్తుండగా లింగంపల్లి గుల్‌మెహార్ పార్కు వద్ద నుంచి తరలిస్తుండగా, విశ్వసనీయ సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. కాగా ఈ గంజాయి ప్యాకెట్లను పూనేలోని సునీల్ అనే వ్యక్తికి సరఫరా చేసేందుకు లింగం, రాజులు ప్రయత్నించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఎస్ఓటీ, చందానగర్ పోలీసులు వీరి వద్ద నుంచి 90 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు. కాగా నిందితుల్లో ఒకరైన లింగం మీద బాలా నగర్, పటాన్‌చెరు, రాయికోడ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్‌డిపి ఎస్ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2022 లో పిడి యాక్ట్ మీద లింగం జైలుకు వెళ్లి వచ్చాడు. సున్నపు రాజు మీద సైతం పశ్చిమ గోదావరి జిల్లా కిర్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌డిపిఎస్ కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి గంజాయి ప్యాకెట్లతో పాటు స్విఫ్ట్ డిజైర్ కారును, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఎడిసిపి అభినందించారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్**


ధర్నా నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు

ధర్నాచౌక్, ఆగస్టు 26, ప్రభాతవార్త: కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు జే.కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటియూ) ఆగస్టు 15 నుండి సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా 12వ రోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయకుండా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్ చేస్తామని మొండిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చర్చలకు ముందు 1520 పోస్టులు ప్రకటించి, చర్చల అనంతరం 1920 పోస్టులు ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నగర నాయకులు రాజేశ్వరి, లక్ష్మి, అమ్మాజీ, విజయ, ప్రణయశీల తదితరులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో ఓడిస్తాం


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎఐవైఎఫ్ నాయకులు

సైఫాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: యువతను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని, బిఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర హెచ్చరించారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం శనివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు 'బిఆర్ఎస్ హఠావో-తెలంగాణకు బచావో' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు వ్యతిరేకమని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు పేపర్ లీకేజి, లిక్కర్ మాఫీయా, మహిళలకు రక్షణలేని కల్పించలేని ప్రభుత్వం, విద్యార్థులను తాకట్టు పెట్టి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ నాయకులు నిర్లకంటి శ్రీకాంత్, వెంకటేశ్వరు , లింగం రవి, బిజ్జు శ్రీనివాసులు, మొగిలి లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి


కార్వాన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే కౌసర్, జోనల్ కమిషనర్ వెంకటేష్

**ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్**

మెహిదీపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి అందుబాటులోకి తేవాలని స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ జీహెచ్ఎంసీ అధికారు లను ఆదేశించారు. కోట్లాది నిధులతో నియోజకవర్గంలోని పలు బస్తీలు, కాలనీలలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. శని వారం ఖైతరాబాద్ జోన్ జోనల్ కమిషనర్ వెంకటేష్‌తో కలిసి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా టోలిచౌక్, హకీంపేట్, బాల్‌రెడ్డినగర్, అక్బర్‌పుర, ఎండి లైన్స్, అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్, గుడిమల్కాపూర్ సత్యనారాయణనగర్, కార్వాన్ గిరకపల్లి, నేతాజీ నగర్‌లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు హకీంపేట్ జంక్షన్‌లోని మేజర్ నాలాను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ..కార్వాన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను విడుదల చేయించి అభివృద్ధి చేస్తున్న ఘనత మజ్లిస్ పార్టీకేదక్కుతుందన్నారు. అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఆయన వెంట కార్పొరేటర్లు మహ్మద్ నసీరుద్దీన్, హరాన్‌ఫరాన్, బద్రుదుద్దీన్, మజ్లిస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానికులు ఉన్నారు.

## రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడం గొప్ప కార్యక్రమం


మొక్కలను నాటుతున్న ప్రభుత్వ విప్ ప్రభాకర్‌రావు, ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

బేగంబజార్, ఆగస్టు 26 ప్రభాతవార్త: : రాష్ట్రంలో పచ్చదనాన్ని తద్వారా ఆటవీ విస్తీర్ణాన్ని పెంచాలన్న లక్ష్యంతో పెద్ద ఎత్తున్న చెట్లు నాటే హరిత హారం కార్యక్రమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్ ఎస్.ఎం.ప్రభాకర్ రావు,నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌లు పేర్కొన్నారు. నాంపల్లిలోని ప్రియాంక డిగ్రీ కాలేజీ విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు అధికంగా నాటితే వాటివల్ల వచ్చే ఆక్సిజన్‌ను పీల్చుకుని ప్రజలు ఆలర్జీ, ఆస్తమాల వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చుని అన్నారు. పూర్వ కాలంలో అశోక్‌సామ్రాట్ పెద్ద ఎత్తున్న చేపట్టి చెట్లు నాటారని గుర్తుచేశారు.ఈ లక్ష్యాన్ని సాధించాలంటే విద్యార్థులు,ప్రజలు, ఉద్యో గులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పెద్ద సంఖ్యలోమొక్కలు నాటాలని క్రమశిక్షణతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మురళీ, సంజయ్,వాల్మీకి,బంగారి ప్రకాష్, ప్రియాంక,పవన్,సునీల్,మజీద్, ఇక్బాల్,యూసుఫ్,రవిముదిరాజ్‌లు తదితదిరులు పాల్గొన్నారు

## ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ పాదయాత్ర

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 26, ప్రభాతవార్త : తెలంగాణ పార్టీ అధిష్టానం శేరిలింగంపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పిలుపు మేరకు ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం డివిజన్ సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ పరిధిలోని తులసినగర్ 1,2, భూదేవిహిల్స్, వాంబేకాలనీలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక వాసులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్ళి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి పనులన్నీ దాదాపు 90శాతం పూర్తయ్యాయని అన్నారు. తులసీనగర్, శ్రీ తులసినగర్ కాలనీలలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజి, సీసీరోడ్డు పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. భూదేవిహిల్స్, వాంబే కాలనీలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. మంజీరావాటర్, డ్రైనేజి లైన్లు, సీసీ రోడ్లు వేసి కాలనీలను అభివృద్ధి చేశామన్నారు. ఇంకా కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వాటిని కూడా దశలవారిగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉషారాణి, నాగరాణి, రవీందర్‌రెడ్డి, రవికుమార్, రవి నాయక్, సమ్మారెడ్డి, జి.శ్రీనివాస్, శివరాజ్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : మద్దెర్ల శ్యామ్ సుందర్

అడ్డగుట్ట,ఆగస్టు 26 ప్రభాతవార్త: ఓటర్ల జాబితాలో ఉన్న తప్పు, ఒప్పులను సరి చేసుకోవాలని, 18 ఎసంవత్సరాలు పూర్తైన వారు తప్పని సరిగా ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నేత మద్దెర్ల శ్యామ్ సుందర్ ఎసూచించారు. శనివారం అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ బూత్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందన్నారు. అందు వల్ల తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకునేందుకు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. అడ్డగుట్ట డివిజన్ బిజెవైఎం అధ్యక్షుడు గెల్లుఉదయ్ యాదవ్, బిజెపి నాయకులు హంసరాజ్, నరేందర్,సాయిబాబా, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయం

**అస్సాం ఎమ్మెల్యే పరమానంద్**

ధర్నాచౌక్, ఆగస్టు 26, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే పరమానంద్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం భోలక్‌పూర్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో ప్రవాస్ యోజన సమీక్షా సమావేశం బీజేపీ ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పరమానంద్ మాట్లాడుతూ బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావటమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. కుటుంబ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడబోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాలలో మునిగిపోయిందని, బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ తెలియచేసి, కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమీక్షా కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవిచారి, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, జమాల్‌పురి నందు, బీజేపీ నల్గొండ జిల్లా ఇన్‌చార్జి భరత్‌గౌడ్, బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.కే.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## 24 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన


సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

సైఫాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని కిషోర్‌కుంజ్ స్కూల్ లైన్‌లో 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు అంబర్‌పేట ఎమ్మెల్య కాలేరు వెంకటేష్ శనివారం గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించి వాటిని పరిష్కరిస్తానని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

**ప్రేమ్‌నగర్‌లో 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం..**

అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రేమ్‌నగర్‌లో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సిసి రోడ్డు పనులకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. సరైన రోడ్డులేక ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు మేలు చేసేందుకు ఎమ్మెల్యే సిసి రోడ్డు అందిస్తున్నందుకు స్థానికులు ఆయనకు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిసి బంధు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బిసి బంధు చెక్కులన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ ఎంఆర్‌ఓ సంధ్యారాణి, యుసిడి డైరెక్టర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ఠాపన


ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న వేదపండితులు

జీడిమెట్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త: గాజుల రామారం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ్శ్రీశ్రీరేణుకాఎల్లమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈవేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి విగ్రహాప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం అదృష్టకరం అన్నారు. ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు తప్పక ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీఎంపి రాపోలు ఆనందభాస్కర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయకమిటి సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యం : ఎమ్మెల్యే వివేకానంద్**

ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. గాజులరామారంలోని ఆక్సిజన్ పార్కులో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని, సిఎం కెసిఆర్ తలపెట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రజలంతా స్వతహాగా పాల్గొని మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్, శ్రీనురెడ్డి, హార్టికల్చర్ అధికారులు రఘువీరారెడ్డి, ఉమాదేవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపిస్తాయి: ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ వాల్మీకినగర్ బస్తీవాసులు బిఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను కలిసి ఘనంగా సత్కరించి ఈ మేరకు తమ అంగీకారాన్ని తెలిపారు. ఈ సందర్భంగా బస్తీ సంఘం సీనియర్ నాయకుడు పాశం రవి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేగా మూడవ సారి ముఠాగోపాల్ పేరును ప్రకటించినందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బస్తీవాసులు రేణుక, తాటికొండ శ్రీను, అంజమ్మ, అజయ్, సుశీల, రమేష్, కిషోర్, పద్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**మాజీ కేంద్రమంత్రి సర్వే సత్య నారాయణ**


సికింద్రాబాద్‌లో మదర్ థెరిస్సాకు నివాళులర్పిస్తున్న కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 26 ప్రభాతవార్త: నిశ్వార్థమైన సేవలతో మాతృమూర్తి, సంఘ సేవకురాలు మదర్ థెరి స్సా ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ పిలుపునిచ్చారు. సంఘ సేవకురాలు మదర్ థెరిస్సా జయం తిని పురస్కరించుకొని శనివారం సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలో మదర్ థెరిసా్స కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మదర్ థెరిసా్స మహనీయురాలి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, నంది కంటి రవి, బాబురావు, బల్వంత్ రెడ్డి, ఆర్.డి.నాగేశ్ యాదవ్, డి.బాబురావ్, క్రైస్తవ సంఘాల నేత జరుసలేమ్, మత్తయ్య,యోహన్ తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య పరిరక్షణకు చిరు ధాన్యాలు మేలు : మురళీధర్ రావ్**

కంటోన్మెంట్,ఆగస్టు 26 ప్రభాతవార్త: ఆరోగ్య పరిరక్షణకు నాయా మిల్లెట్స్ (చిరుధాన్యాలు) ఎంతో మేలని బిజెపి యూపి ఇన్‌చార్జీ మురళీధర్ రావ్, మాజీ మంత్రి డాక్టర్ శంకర్‌రావ్‌లు తెలిపారు. శనివారం కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి సంచార పురి కాలనీ ఓల్డ్ ఎయిర్‌పోర్ట్, జయనగర్‌లో ఏర్పాటు చేసిన నాయా మిల్లెట్స్(చిరు ధాన్యాలు) బ్రేక్ పాస్ట్ కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లెట్స్‌తో ఏర్పాటు చేసిన వంటకాలు తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు సుస్మిత శంకర్ రావ్, పరశరామ్, రజనీ రెడ్డి,1వ వార్డు అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలి

**వైస్‌చైర్మన్ పద్మారావు**


మొక్కలు నాటుతున్న వైస్‌చైర్మన్ పద్మారావు తదితరులు

దుండిగల్, ఆగస్టు 26 ప్రభాతవార్త : తెలంగాణకు హరితహారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేడియం పక్కన ఉన్న పట్టణ ప్రకృతివనంలో 1200ల మొక్కలు నాటారు. ఈకార్యక్రమానికి వైస్‌చైర్మన్ పద్మారావు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సిఎం కెసిఆర్ హరితహారం పథకాన్ని ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సంవత్సరం హరితహారంలో నిర్దేశించిన వాటికన్న ఎక్కువ మొక్కలు నాటి కాపాడుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకున్నప్పుడే తగిన ఫలితాలు దక్కుతాయన్నారు. కార్యక్రమంలో కమీషనర్ సత్యనారాయణరావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, ఎలుగారి సత్యనారాయణ, బండారి మహేందర్‌యాదవ్, మేనేజర్ నర్సింహులు, ఆర్‌వో సునంద, ఫారెస్ట్‌సెక్షన్ ఆఫీసర్ శ్రావ్య, ఎన్విరాన్మెంట్ సాత్విక్, నాయకులు బుచ్చిరెడ్డి, మల్లేష్, సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడతాను : కార్పొరేటర్ రోజాదేవి


అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రోజాదేవి

కూకట్‌పల్లి, ఆగస్ట్ 26, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడతానని కార్పొరేటర్ రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల వివేకానందనగర్ డివిజన్‌లోని బాగ్ అమీర్ వార్డు ఆఫీస్‌లో కాలనీలోని పలు సమస్యల గురించి జిహెచ్ఎంసి, విద్యుత్‌శాఖ, వాటర్‌వర్క్స్ ఇతర సిబ్బందితో కలిసి చర్చించారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్క రించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి ప్రారంభం కానున్న పాదయాత్ర గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్స్ వహీదాలీ, ఆశ, ప్రియాంక, సుజాత, మృదుల, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం


ఛలోమైదాన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

హైదరాబాద్, ఆగస్టు 26,ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని పల్లవి విద్యాసంస్థల చైర్మన్ మల్కా కొమురయ్య అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లవి ఇంజనీరింగ్ కాలేజీ న్యాక్‌నుంచి ఏగ్రేడ్ గుర్తింపు పొందడం సంతోషంగా ఉందన్నారు. కెజిటూ పిజి వరకు తమ సంస్థ ద్వారా ప్రతిఏటా వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తమ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందారని వెల్లడించారు. ప్రముఖ ఐటీకంపెనీలో తమ విద్యా ర్థులకు 13లక్షల ప్యాకేజీ అందుకున్నారని వివరించారు. 2024 -25 యుజిసి ద్వారా స్వయం ప్రతిపత్తి హోదా కలిగిందని భవిష్యత్‌లో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్లు కొమురయ్య వివరించారు. ఈకార్యక్రమంలో సిఓఓ మల్కా యశస్వి, డైరెక్టర్లు నవీన్, గోవర్ధన్ ,ప్రిన్సిపల్ ఎంబిరాజు తదితరులు పాల్గొ న్నారు.


మాదాపూర్‌లో ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## మహిళలకు చీరలు పంపిణీ


సుల్తాన్‌పూర్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేసిన కర్ణాటక ఎమ్మెల్సీ హెచ్.డి.గోపినాథ్, మహిళామోర్చా జాతీయనేత డా.పద్మ

ఫిల్మ్‌నగర్, ఆగస్ట్ 26, ప్రభాతవార్త : ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కార్ణటక ఎమ్మెల్సీ హెచ్.డి. గోపినాథ్ ఎర్రగడ్డ డివిజన్, ఓల్డ్ సుల్తాన్‌పూర్ కమ్యూనిటీ హాల్‌లో బిజెపి జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు డా.పద్మ వీరపనేని ఏర్పాటు చేసిన ఆశా వర్కర్స్ అండ్ అంగన్‌వాడి మీట్ కార్యక్రమానికి కర్ణాటక ఎమ్మెల్సీ హెచ్.డి.గోపినాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఆశా వర్కర్స్, అంగన్‌వాడి మహిళలకు శ్రావణమాసం సందర్భంగా చీరలను కానుకగా అందజేసి, విందు భోజనాలు ఏరా ్పటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**హరితహారాన్ని మహోద్యంగా చేపట్టాలి : మంత్రి తలసాని**

కంటోన్మెంట్,ఆగస్టు 26 ప్రభాతవార్త: పచ్చదనాన్ని పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం హరిత హార కార్యక్రమాన్ని మహో ఉద్యమంగా నిర్వహిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన హరిత హార కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రత్యేక శ్రద్ధతో హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అడవుల పునరుద్ధరణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్,బేగంపేట్ డిసి శంకర్, కళాశాల ప్రిన్సిపాల్, ఉజ్వల్, మాజీ కార్పోరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఓటు హక్కు ఎంతో విలువైంది : కొంతం దీపిక**

కంటోన్మెంట్,ఆగస్టు 26 ప్రభాతవార్త: సమాజంలో ఓటు హక్కు అతీ కీలకమైందని, అందు వల్ల తమ విలువైన ఓటు హక్కును వృధా చేయకుండా సామార్ధులను ఎన్నుకోవాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. శనివారం మోండా డివిజన్‌లోని ఆదయ్య నగర్ మారేడ్‌పల్లి ప్రాంతాల్లో ్లని ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిర్వహించిన పోలింగ్ స్టేషన్లను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను సరి చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో తప్పు, ఒప్పులు ఉంటే బూత్ ఇన్‌ఛార్జీలతో సంప్రదించి ఓటర్ల జాబితాలో సరి చేసుకోవాలన్నారు.

## మల్లికార్జున ఖర్గేకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



సంజీవరెడ్డి నగర్, ఆగస్ట్ 26, ప్రభాతవార్త : చేవెళ్ళ కేంద్రంగా శనివారం నిర్వహించే కాంగ్రెస్ ప్రజాగర్జన సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి స్వాగతం పలికేందుకు శనివారం శంషాబాద్ విమానాశ్రయానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. నియోజకవర్గం నుండి దాదాపుగా 20కార్లతో విమానాశ్రయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నీలిమా మాట్లాడుతూ కాంగ్రెస్ చేవెళ్ళ వేదికగా ఎస్సీ, ఎస్టీ ప్రజా గర్జన బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విమానాశ్రయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి కోట నీలిమ ఆధ్వర్యంలో సనత్‌నగర్ నియోజకవర్గ ప్రజలు స్వాగతం పలికారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన ఆర్వీమహేందర్‌కుమార్



గోషామహల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: ఉద్యమ నేత గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్వీ మహేందర్‌కుమార్ సచివాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. పార్టీ ఆవిర్భావం నుండి సుదర్ఘమైన తెలంగాణ ఉద్యమంలో చురుగా పాల్గొనడంతో పాటు ఎలాంటి పదవులు ఆశించకుండా గోషామహల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందించిన సేవలను గుర్తించి గోషామహల్ నియోజక వర్గం నుండి బిఆర్ఎస్ టిక్కెట్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

**బోరబండ డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల వెరిఫై ఇన్‌స్పెక్టర్‌గా నునావత్ రవి**

యూసఫ్‌గూడ ఆగస్టు 26 ప్రభాతవార్త : బోరబండలో ప్రభుత్వ కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారుల వివరాలను వెరిఫై చేసేందుకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నునావత్ రవి నియమించారు. రెండు రోజులుగా యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలో లబ్దిదారుల నుంచి ఇళ్ల వెరిఫికేషన్ కోసం రూ.500 నుంచి రూ.5 వేల వరకు వసూలు చేశారని అదేవిధంగా డబ్బులు ఇవ్వకపోతే ఇల్లు క్యాన్సిల్ చేస్తానని బెదిరించాడని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ రవికుమార్ తెలియజేశారు.

## విద్యుత్ తీగ చోరీ

బేగంపేట ఆగస్టు 26,ప్రభాతవార్త : బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాతాజీ నగర్ సమీపంలోని ఓ ప్రయివేటు స్థలంలో ఉన్న విద్యుత్ స్తంభాల నుంచి దొంగలు తీగలను కట్ చేసి ఎత్తుకు పోయారు.బేగంపేట లోని కూకట్‌పల్లి నాలా అభివృద్ధి పనులు జరుగుతుండటం ఓ ప్రయివేటు స్థలంలో నుంచి లారీలు రాక పోకలు సాగిస్తున్నాయి.దీంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేసారు.ఇది గమనించిన దొంగలు రాత్రికి రాత్రే మూడు స్తంభాల మధ్య ఉన్న విద్యుత్ తీగలను కత్తిరించుకుని పోయారు.స్థానికంగా నివాసం ఉంటున్న వారు ఉదయం లేచి చూస్తే విద్యుత్ తీగలు కత్తి రించి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఇదే ప్రాంతంలో లారీలకు చెందిన రెండు బ్యాటరీలు కూడా దొంగలు ఎత్తుకుని పోయినట్లు స్థానికులు తెలియజేసారు.ఈ దొంగతనాలతో స్థానికంగా నివాసం ఉంటున్న వారు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలి : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో బాక్స్‌లంగడీ పోటీలను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,ఆగస్టు 26 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు మక్కువ చూపాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డిలు తెలిపారు. బాక్స్‌లంగడీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం బోయిన్‌పల్లిలోని సెయింట్ ఫీటర్స్ గ్రామర్స్‌స్కూల్‌లో నిర్వహించిన బాక్స్‌లంగడీ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం పోటీల్లో పాల్గొనే వివిధ జట్ల క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాక్స్‌లంగడీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ముప్పిడి మధుకర్, అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు వి.ఎస్.ఏ.రాజు, కార్యదర్శి మారుతీ హాజారే, సెయింట్ ఫీటర్స్ గ్రామర్ స్కూల్ చైర్మన్ రణదీర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,రాజులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాకు నివాళ్లు



మదర్ థెరిస్సాకు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేత మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, ఆగస్టు 26 ప్రభాతవార్త: మానవతా వాధి మదర్ థెరిస్సా 113వ జయంతిని పురస్కరించుకొని శనివారం బోయిన్‌పల్లిలోని బిఆర్ఎస్ పార్లమెంట్ కార్యాలయంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్, ముప్పిడి మధుకర్, ప్రభుగుప్త, కుమార్, నర్సింగరావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయం పునర్నిర్మాణానికి విరాళం



ఆలయకమిటి సభ్యులకు విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ గణేష్

దుండిగల్, ఆగస్టు 26 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గ్రామంలో పునర్నిర్మించిన శ్రీశ్రీరాజ రాజేశ్వరిదేవి పోచమ్మ ఆలయంకు మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్ తనవంతు సహకారంగా రూ,1,01,116లను విరాళం ప్రకటించారు. ఈమేరకు శనివారం ఆలయ కమిటి సభ్యులకు ఆయన విరాళం అందజేశారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మదర్‌థెరిస్సా ఆశయ సాధనకు పాటుపడాలి

**కొలన్ శ్రీనివాస్‌రెడ్డి**

నిజాంపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త : సెయింట్ మదర్‌థెరిస్సా 113 జయంతిని పురస్కరించుకొని కల్వరి టెంపుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుకు సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మదర్‌థెరిస్సా విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను అక్కున చేర్చుకొని ఎనలేని సేవలందించిన నోబెల్ అవార్డు గ్రహీత, సెయింట్ మదర్‌థెరిస్సా ఆశయసాధనకు అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, నాగభూషణం, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు చర్యలు: కమిషనర్ శ్రీహరి



మొక్కలు నాటుతున్న కమిషనర్ శ్రీహరి తదితరులు

కొంపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త : హరితహారం కార్యక్రమంలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి చర్మాస్ రోడ్డులో కమిషనర్ శ్రీహరి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్తీబాటలో పాల్గొన్న నాయకులు

బేగంబజార్, ఆగస్టు 26 ప్రభాతవార్త:గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్ బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బస్తీ పెద్దలను కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను వివరించారు.



## పద్మశాలి శంఖారావ సభను విజయవంతం చేయండి

**పద్మశాలి రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు అబంటి శ్రీనివాస్**

మెహిదీపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త : సరూర్‌నగర్ స్టేడియంలో సెప్టెంబర్ 3న నిర్వహించ తలపెట్టిన పద్మశాలి రాజకీయ శంఖారావ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు అబంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజకీయాల్లో దామాషా ప్రకారం పద్మశాలీలకు రావాల్సిన వాటా సాధించుట కోసం ఈ సభను నగరంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్వాన్ పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు జూలూరి మోహన్‌రావు ఆధ్వర్యంలో శనివారం పద్మశాలి శంఖారావ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మార్కెండయ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబటి శ్రీనివాస్, బిజెపి కార్వాన్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కట్ల అశోక్‌లు హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగితేనే రాజకీయ ఫలాలు అందుతాయన్నారు. రాజకీయంగా పద్మశాలీలకు రావాల్సిన వాటాను సాధించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సెప్టెంబర్ 3న నిర్వహించ తలపెట్టిన పద్మశాలీల రాజకీయ శంఖారావ సభకు ప్రతి ఇంటి నుంచి కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి సంతోష్, ఉపాధ్యక్షులు గంజి రఘునాథ్, మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల, కల్పన పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## బిజెపి సిద్ధాంతాలు నచ్చడం వల్లే భారీగా చేరికలు : వడ్డేపల్లి



పార్టీలో చేరిన యూత్ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 26, ప్రభాతవార్త : బిజెపి సిద్ధాంతాలు విధివిధానాలు నచ్చడం వల్లనే యువత పార్టీ వైపు మొగ్గు చేపుతో oదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. వడ్డేపల్లి నాయకత్వంలో బాలానగర్ డివిజన్ వినాయక నగర్ కాలనీలోని గజముఖ యూత్ సభ్యులు శనివారం బిజెపి పార్టీలోకి చేరారు. యూత్ సభ్యులను వడ్డేపల్లి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ప్రదీప్, బన్నీ, సాయిచరణ్, చిన్న, మోహన్, సన్నీ, శంకర్, బాలు, బబ్లూ, ఈశ్వర్, విశాల్, బిస్సులు ఉన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ గల పార్టీగా ప్రజల్లో అపారమైన గుర్తింపు తెచ్చుకున్న బిజెపి విధివిధానాలు సిద్ధాంతాలు నచ్చడంతో పలువురు బిజెపిలో చేరుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జి.రమేష్, కార్యదర్శి లక్ష్మణ్, మహిళా నాయకురాలు శివరంజని, లతా, వాణి తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిని మార్చాలి



బిఆర్ఎస్ భవనం ఇంఛార్జి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, ఆగస్టు 26 ప్రభాతవార్త: చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ సలావుద్దీన్ లోధీని మార్చి పార్టీ కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు పార్టీ అధిష్టానం టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ శనివారం నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ,మల్లిఖార్జున్ యాదవ్,పి.లక్ష్మణ్‌రావు, గోపీగౌడ్‌లు బిఆర్ఎస్ భవనం ఇంఛార్జి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా మహ్మద్ సలావుద్దీన్ లోధీని ప్రకటించటం పట్ల పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తాము బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకం కాదని,పార్టీ కోసం పని చేసిన నాయకులకు మాత్రమే చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ బిఆర్ఎస్ భవనం ఇంఛార్జి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశామని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇలియాస్ ఖురేషీ,మల్లిఖార్జున్ యాదవ్‌లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దిగంబర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.కాగా నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కూడ చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా మహ్మద్ సలావుద్దీన్ లోధీని ప్రకటించటం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం

**కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి**



పార్కులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ పన్నాల

నాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందామని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ శక్తి సాయినగర్ పార్కులో కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పన్నాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బేతి శ్రీరాములు, ఎస్‌వీ.శ్రీనివాస్, వాసు, సుధాకర్, ఫాతిమారెడ్డి, రాములు, కృష్ణయ్య, హార్టికల్చర్ అధికారి స్రవంతి, గార్డెన్ సిబ్బంది శ్రీను, కొమురమ్మ, నాయకులు శ్రవణ్, శ్రీకాంత్, ప్రవీణ్, రాపోలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం : దేవుడు

కంటోన్మెంట్,ఆగస్టు 26 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని సీనియర్ నాయకుడు డి.బి.దేవేందర్ (దేవుడు) తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి రెండు పర్యాయాలు గెలుపొందిన సర్వే సత్య నారాయణ గత 10 యేండ్ల నుంచి ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉన్నారన్నారు. కంటోన్మెంట్ బిఆర్ఎస్ టికెట్ ఆయన అల్లుడు క్రిషాంక్‌కు కెటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తానని దరఖాస్తు చేసుకోవడం సరైంది కాదన్నారు. గత 45 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న తమ సేవలను గుర్తించి అధిష్టానం కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలన్నారు.



మాట్లాడుతున్న ముంబాయి పర్లే ఎమ్మెల్యే పరాగ్ అల్వాని

## కేంద్ర అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ముంబయి పర్లే ఎమ్మెల్యే పరాగ్ అల్వాని**

తార్నాక, ఆగస్టు 26 ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ముంబాయి పర్లే ఎమ్మెల్యే పరాగ్ అల్వాని పేర్కొన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం శాంతినగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లాయర్లు, వివిద మత పెద్దలు, కుల సంఘటాల నాయకులతో కలసి మాట్లాడారు. బిజేపీకి మద్దతు తెలుపాలని కోరారు. అనంతరం నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే పరాగ్ అల్వాని మాట్లాడుతూ ప్రతిఒక్కరిని కలువాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహకాళి జిల్లా అధికార ప్రతినిధి శారదా మల్లేష్, వంజరి నర్సింగ్ హోం యజమాని డా. ఎస్‌ఈ.ఆంజనేయులు, డాక్టర్. అరుణ్ ఐనా పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త : బాచుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం (27-08-2023) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి నిజాంపేట, ఎస్ఎంఎస్, ఎస్ఎల్‌జీ ఫీడర్‌ల పరిధిలోని శ్రీనివాస్‌లేక్‌వ్యూ, నూతన పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, బాచుపల్లి గ్రామం, బాచుపల్లి సిగ్నల్ నుండి శిఖరవిల్లాస్ వరకు ప్రధాన రహదారి, శ్రీనిధి అపార్ట్‌మెంట్స్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10గంల నుండి సాయంత్రం 5గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## మంచినీటి సమస్యలను పరిష్కరించాలి



జలమండలి జీఎం సంతోష్ కుమార్‌కు సమస్యలను వివరిస్తున్న కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్

తార్నాక, ఆగస్టు 26 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జలమండలి జీఎం సంతోష్ కుమార్‌కు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్ వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిదంగా డ్రైనేజీ, మంచినీటీ పైపులైన్ పనుల కోసం నిధులను కేటాయించాలని, మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వారు జీఎంను కోరారు. అందుకు జీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ కళాశాల వద్ద హరితహారం

మైలార్‌దేవ్‌పల్లి,ఆగస్టు 26 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని హార్టికల్చర్ కళాశాల వద్ద శనివారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో వన్‌డే వన్ క్రోర్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యుడిషియల్ ఆఫీసర్లతో సమావేశం

నాంపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త : మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నాంపల్లి క్రిమినల్ కోర్టు భవనంలో జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్‌పై మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సెషన్స్‌జడ్జి ప్రేమవతి, ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి రమాకాంత్, 2వ ఆదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి భూపతి, 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి అనిత, మెట్రోపాలిటన్ న్యాయసేవవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైశ్వాల్‌లు మెట్రోపాలిటన క్రిమినల్ కోర్టు యూనిట్, మనోరంజన్ కాంప్లెక్స్ యూనిట్, సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్ జ్యుడిషియల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.

## 119 నియోజకవర్గాల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ పోటీ

**ఆప్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



ప్రసంగిస్తున్న ఆమ్‌ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

చిక్కడపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త: దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆమ్ ఆద్మీ పార్టీ అందిస్తున్న అవినీతి రహిత పాలన, మత సామరస్యంతో కూడిన శాంతియుత జీవనం, సరసమైన ఖర్చుతో మెరుగైన జీవనం వంటి చూసి తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు ఆదరిస్తున్నారని, ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. అద్భుతమైన ప్రజాదరణతో తెలంగాణ తమ పార్టీ వేగంగా విస్తరిస్తోందని శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సికింద్రాబాద్ లోకసభ నియోజకవర్గం ఆప్ ముఖ్యకార్యకర్తలు, కోర్ కమిటీ సభ్యుల సమావేశం సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ హరిచరణ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ఉచిత నాణ్యమై విద్య, ఉచిత నాణ్యమైన ఆరోగ్యసంరక్షణ వ్యవస్థ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 20వేల లీటర్ల వరకు ఉచిత తాగునీరు అనే నాలుగు అంశాలు సామాన్యులకు ప్రసిద్ధి చెందినవి అని, వీటిని ఆప్ పాలిత రాష్ట్రాలైన ఢిల్లీ, పంజాబ్‌లలో పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో నిర్మాణాత్మకంగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహ్మద్ మాజీద్, డాక్టర్ సాల్మన్‌రాజ్, డాక్టర్ పుట్ట పాండురంగ, ముషీరాబాద్, సికింద్రాబాద్, నాంపల్లి, సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్‌లు టి.రాకేశ్‌సింగ్, షాహదత్ ఖాన్, జిషాన్ నెహరీ, జైసింగ్ యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి ఎం.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు



మణికొండలో మొక్కలు నాటుతున్న నాయకులు

నార్సింగి, ఆగస్టు 26 ప్రభాతవార్త : హరితహారం కార్యక్రమంలో భాగంగా నార్సింగిలో ప్రజా ప్రతినిధులంతా కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ గోర్ల వెంకటేష్ యాదవ్, కమీషనర్ నరేందర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కడ చెట్లు ఎక్కువగా ఉంటాయో అక్కడ వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు. భూగర్భ జలాలు సైతం పైపైనే ఉంటాయని, నేలలు సారవంతంగా మారుతాయన్నారు. ప్రకృతిని ఆరాధించడం మన సంస్కృతిలో భాగమని, మనమంతా స్వచ్ఛందంగా మొక్కలు నాటుదామని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ తమ బిడ్డల పుట్టిన రోజున మొక్కలు నాటి మూడేళ్ల పాటు సంరక్షిస్తే ఆ మొక్కలు మనకు జీవితాంతం ప్రాణ వాయువును ఇస్తాయని తెలిపారు. పూలు, పళ్లు, నీడ, ప్రాణవాయువునిచ్చే మొక్కలు పెంచడంను ప్రతీ ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే మణికొండ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమీషనర్ ఫల్గుణ్ కుమార్, కౌన్సిలర్ పద్మారావ్, మాజీ సర్పంచ్ యాలాల నరేష్ తదితరులు హరితహారంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం



మాజీమంత్రి షబ్బీర్ అలీకి టిపిసిసి కార్యదర్శి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ ధరఖాస్తు అందజేస్తున్న దృశ్యం

చార్మినార్,ఆగస్టు 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకండ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టిపిసిసి కార్యదర్శి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ అన్నారు. చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తనకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టిక్కెట్ కేటాయించాలని కోరుతూ ఆయన గాంధీభవన్‌లో మాజీమంత్రి షబ్బీర్ అలీకి ధరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ వలీయుల్లా షమీమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మేడ్ క్షత్రియ్ స్వర్ణకార్ సమాజ్ ఆధ్వర్యంలో కావడి యాత్ర



ఎమ్మెల్యే రాజాసింగ్‌కు కావడి యాత్రలో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

యాకత్‌పుర, ఆగస్టు 26 ప్రభాతవార్త : మేడ్ క్షత్రియ్ స్వర్ణకార్ సమాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం పాతబస్తీలో అత్యంత వైభవంగా కావడి యాత్రను నిర్వహించనున్నట్లు సమాజ్ ప్రతినిధులు మహేంద్ర కుమార్ కడేల్, శ్రీరామ్ సునాలియా, విష్ణు ఝింగ్,రాజేష్ ఖిప్పల్‌లు తెలిపారు.చార్మినార్ సమీపంలోని మదన్ భవన్ నుంచి ఆదివారం ఉదయం 7.31 గంటలకు యాత్ర ప్రారంభమై నార్సింగ్‌లోని శ్రీ మఛలేశ్వర మహాదేవ్ మందిరం వరకు కొనసాగుతుందని వారు తెలియజేశారు. గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కావడి యాత్రను ప్రారంభిస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్‌నివాస్ భామా, సంజయ్ ఖిప్పల్,విష్ణు కడేల్‌తో పాటు పాల్గొన్నారు.


**వార్త CLASSIFIEDS**

**FOR SALE**

★ Independant House For Sale 280 Sq Yards At Bhongir Back Side Of Post Office - Ramesh 9347392205

(Ro.No. 23390)

**HOUSE FOR SALE**

★ Ramnareshnagar, Hydernagar, kukatpally G+3 Building 100 Sq yds. Rents 60K Per/Month Clear Title Rs: 1.20Cr 500 Meters From Highway Road. For Sale Cont: 9849020421.

(Ro.No.6119465)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

EE-Div.15, సికింద్రాబాద్ జోన్, GHMC

ఇ ప్రొక్యూర్‌మెంట్ నోట్ నెం: 19/EE/Div-15/SBZ/GHMC/2023-24 తేదీ: 26.08.2023. పనిపేరు: FY (2023-24) సంవత్సరం కొరకు GHMC సికింద్రాబాద్ జోన్ యొక్క వివిధ రకాల వాహనాలు మరియు యంత్రాల కోసం బ్యాటరీల సేకరణ-రవాణా. (రూ.54.23 లక్షలు). టెండర్ చివరి తేదీ, సమయం : 02.09.2023 మ.2.00గం. సంబంధిత చిరునామా : శ్రీ ఎస్. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 15, సర్కిల్-15, ముషీరాబాద్, సికింద్రాబాద్ జోన్, ఆఫీస్, GHMC. సెల్ నెం: 9704456422. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.5859-PP/CL/Advt/1/2023-24 తేదీ: 26.08.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, SBZ, GHMC.



**PUBLIC NOTICE**

The General Public are hereby informed that **SMT.MEDOJU ANURADHA D/O. Sri. Medoju Eashwara Chary,** R/o. H.No.1-4-158/71, Ground Floor, Saipuri Near Sai Baba Temple, Sainikpuri, Tirumalgiri, Hyderabad, Telangana State who is intending to purchase Flat No.203, bearing Separate GHMC No.8-2-402/3/2/3/3/203 (PTIN 1100850787) of Block No.2 on Second Floor of "BANJARA PETALS" admeasuring 1700 Sq.Ft., (including common areas) together with proportionate Undivided Share of Land admeasuring 60.76Sq.Yds. or 50.80 Sq.Mtrs., out of land 2000 Sq.Yds., in Municipal Nos.8-2-402/3/2 & 8-2-402/3/3, covered by Sy.No.129, corresponding to new Sy.No.385, situated at Road No.5, Banjara Hills, Hyderabad, TS, and intending to avail a Housing Loan from M/s. State Bank of India and offered the above property as security.

It is stated that the Original Link Documents bearing Rectification DeedNo. 1300/2000 dt. 25/04/2000, Regd. before Sub-Registrar, Banjara Hills pertaining to the above property are lost/misplaced.

If any person(s) any right, title, interest or objection in respect of the above property, they may contact the undersigned with relevant documents and objections in writing within Seven days (7 days) from the date of this publication and the Bank shall proceed with the loan and claim if any made thereafter shall not be entertained.

**Sd/-. Devakar.P**
Advocate
Plot No.180, Road No.4,
Trimoorthy Colony,
Mahendra Hills, Secunderabad-26
**Phone No.040-35771731**
**Cell: 98490 25380.**



**PUBLIC NOTICE**

It is here by inform to all the Public my client Mr.Kondepundi Durga Mahesh S/o. K.Vara Prasad aged 37 years old, R/o flat No.101, Mohan Das Nivas, Veenus Enclave, Gajula Ramaram, Medchal Malkajgiri District, Hyderabad-500055 Telangana State. Has he don't know the Arunodaya group is a propriotory firm and the firm managing Director Manchiraju Ananth Raman S/o. M.Janaradhan Rao aged above 40 and his father M.Janardhan Rao aged 70 above and proprietor of Arunodaya group firm and Pedasanaganti Srinivas Rao S/o. Venkateshwara Rao, aged 40 above R/o 22-120/4/A, Sri Siva Sai Nilayam, Vijaya Nagar Colony, Kukatpally, Hyderabad 500072 and Marketing Director of the above firm as he is not aware of this and my client do not have any relation to the above said persons and firm and my client is not at all responsible for the above firm debts and the above said persons personal debts. Here with I state that not to make calls to me regarding the above said issues and please don't come to my home taking the above issues. And I also informed the above issues and situations to the Kukatpally Police Station, Medchal Malkajgiri Dist, Hyderabad.

**Sd/- S.Ramakrishna**
**P.Sree Varalakshmi**
**(Advocates)**
O/o Plot No.85, Flat No.: T1 4th floor, Sri Sai Kunj Apartment, Teachers Colony, Military Dairy Farm Road, Trimulgherry, Secunderabad PO: 500015, Telangana State.
**Mobile : 8309216136.**



**IN THE COURT OF THE I ADDITIONAL JUDGE FAMILY OPP IQBAL HOTEL, PURANI HAVELI, HYDERABAD**
**F.C.O.P NO. 69 OF 2022**

**Between :**
Sharada Muppala
**...Petitioner**
**AND**
M.Surya Narayan Raju
**...Respondent**

To
M.Surya Narayan Raju, S/o. Kishnam Raju, Aged about 73 years, Occ: Nil, R/o. Flat No.311 Star Shelter Apartment, Saidabad, Hyderabad-59, T.S.
**...Respondent**

Whereas the Petitioner herein has filed the above O.P Case against you far dissolution of marriage Under Section 13 of Hindu Marriage Act and you have now renounce of world, if you are alive you can appear before this Hon'ble Court on 29.09.2023 at 10.30 AM, otherwise this Hon'ble I Additional Family Court, Hyderabad will to set exparte.

**"BY ORDER"**
**Sd/-. SYED NASEEB FAHEEM**
**Advocate**
50/B, HIG New Santoshnagar,
Hyderabad-500059, T.S.
**Cell No. 9618165997.**



**PUBLIC NOTICE**

The public in general is hereby informed that my Client SRI.YANAMALA NARASINGA RAO, S/o.Sri. Y.Madhav Rao, Aged about 28 Years, Occ: Pvt. Employee, R/o.Plot No.45/B, Hanuman Nagar, New Bowenpally, Secunderabad-500011 in the capacity of vendee entered into an Agreement of Sale Dated 24.08.2023 to purchase all that the Open Piece of Plot bearing No.23, admeasuring 200 Sq.Yds or 167.21 Sq.Mts, in Sy.Nos.126 to 128, situated at Munganoor Village, Abdullapurmet Mandal, Ranga Reddy District under Turkayamjal Municipality with SRI.Y.JAGAN MOHAN REDDY, S/o.Sri.Y.Yadi Reddy, Aged about 49 Years, Occ: Business, R/o.4-4/15, Street No.1, Ramanuja Nagar, Munuganoor Village, Abdullapurmet Mandal, Ranga Reddy District-501 511 who in the capacity of Vendor thereto claims to be the present owner of the said property.

Any person(s) having any rights, title, claim or interest in the above property, by way of Sale, Inheritance, Possession, Succession, Mortgage, Lien, Lease, Gift or otherwise howsoever in respect of the same, they shall intimate the objection in writing to undersigned with supporting documents thereof within 7 days from the date of publication of this Notice or else any such claims by thereafter shall not be considered by deeming them to have waived and/or abandoned such Rights. And, my Client shall proceed to conclude with the registration process by getting executed Sale Deed in his favor and no claims shall be entertained thereafter.

**Sd/-. N.HARADATTA**
Advocate
(Advocate for the Purchaser/Vendee)
**(Mobile No.9014534684)**

# ప్రజా సేవకే నా జీవితం అంకితం : ఎమ్మెల్యే మైనంపల్లి

## వారం రోజుల తర్వాత మీడియా సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా...


నాయకులు, కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, నేరెడ్‌మెట్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ప్రజలకు సేవ చేసేందుకే నా జీవితం ఉందని, ప్రాణం పోయేంత వరకు తాను మాటపైనే ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. శనివారం ఆయన అనుచరులతో కలసి సమావేశం అయ్యారు. మైనంపల్లి నివాసానికి పెద్దఎత్తున మల్కాజిగిరి,మెదక్ నియోజకవర్గాలనుండి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. ఇటీవల తిరుమలలో మంత్రి హరీష్ రావుపై తాను చేసిన వాఖ్యల నేపథ్యంలో, ఆయన భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ జరిపారు. అనంతరం బి.ఆర్.ఎస్ నుండి ఓ పెద్ద నాయకుడు తనకు ఫోన్ చేసినట్లు తెలిపారు. తన కుమారుడు రోహిత్‌కు మెదక్ టికెట్‌ను నిరాకరించడంతో అనుసరించాల్సిన వ్యూహాలపై అనుచరులతో చర్చ జరిపిన అనంతరం సమావేశంలో మాట్లాడారు. జీవితంలో స్థిరపడటం అంటూ ఉండదని, చనిపోయినతర్వాతే జీవితంలో స్థిరపడినట్లని తెలిపారు. మెదక్ జిల్లాలో 8యేళ్ళుగా అధ్యక్షునిగా పనిచేయడం జరిగిందన్నారు.ఏ పార్టీలో ఉన్న వెన్నుపోటు పెడిచే అలవాటు తనకు లేదని తెలిపారు. మెదక్ ప్రజలు తనకు రాజకీయ భిక్ష పెట్టడం జరిగిందని, నేను ఎప్పుడు కాంగ్రెస్, భారాస, బీజెపిని పార్టీలని తిట్టలేదని స్పష్టం చేసారు. మల్కాజిగిరిలో వారం రోజుల పాటు పర్యటించి, కార్యకర్తలు, నాయకులతో చర్చించిన అనంతరమే నిర్ణయం తీసుకొని మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన భవిష్యత్ కార్యచరణ చేపడతామన్నారు.తన కుమారుడికి తనకంటే ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసే గుణం ఉందని, మెదక్ ప్రజలతో తిరిగి ప్రజాభిప్రాయం సేకరిస్తాడని తెలిపారు.

**నా జోలికి వస్తే ఊరుకోను...** అనవసరంగా తన జోలికి వస్తే ఊరుకోనని, పార్టీని తనేమి అనలేదని, పార్టీ కూడా తనను ఏమి అనలేదని పేర్కొన్నారు. తాను వెనక్కి తగ్గే వ్యక్తిని కానని, ప్రాణం పోయేంత వరకు ఉన్నదే మాట్లాడు తానని తెలిపారు. తనను వ్యక్తిగతంగా ఇబ్బంది పెడితే తాను కూడా వారికి ఇబ్బందులు పెడతానని, తనకు ఎంతో సత్తా ఉందని తెలిపారు. చర్యకు ప్రతి చర్య తప్పక ఉంటుందన్నారు. రేపటి నుండి వారం రోజుల పాటు నియోజక వర్గంలో పర్యటించిన తర్వాతే మీడియాతో తన భవిష్యత్తు కార్యాచరణ తెలుపుతానన్నారు. బి.ఆర్.ఎస్‌లో ఓ పెద్ద నాయకుడు తనకు ఫోన్ చేసాడని తెలిపారు. ప్రజలకు సేవ చేసేదే నా ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజలే నేను - నేనే ప్రజలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు సమస్యలు పరిష్కరించండి: శ్రీవాణి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** డివిజన్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించే విషయంలో అధికారులు పెద్ద వహించాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గుడ్ మార్నింగ్ సరూర్‌నగర్ కార్యక్రమంలో భాగంగా శనివారం చౌడీ బాపు నగర్ కాలనీలోని సభ్యులతో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. అక్కడి పౌర సమస్యల గురించి తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో హరితహారం కార్యక్రమం


మీర్‌పేట్‌లో మొక్కలు నాటిన కమిషనర్ వాణి, మేయర్ దుర్గ తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రోజు కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ అధికారులు, కార్పొరేటర్లతో కలిసి మిథిలానగర్ పార్కులో మొక్కలు నాటి వృక్షార ్చన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎ.వాణి, ఫారెస్ట్ ఆఫీసర్ ఎంవి సుధీర్, కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, కో-ఆప్షన్ సభ్యుడు రజాక్, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆజాధి కా అమృత్ మహోత్సవ్ అనే నినాదంతో 75 సంవత్సరాల స్వాతంత్ర సంబరాలు జరుపుకోవాలని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు మేర మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మూసారాంబాగ్ కృష్ణ తులసినగర్‌లో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది కృష్ణ, నాయకులు కొప్పుల దినేష్, గణేష్, శ్రీకాంత్, సంతోష్, చందు, తులసి, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## శివగంగ కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర

**ఎల్.బి.నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ శివగంగ కాలనీలో కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలో దశాబ్దాలక్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయని విద్యుత్‌శాఖ అధికారులను పిలిపించి స్తంభాలను చూపించి వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. శివగంగా కాలనీ, శివమ్మనగర్, భరత్‌నగర్, కొత్తపేట గ్రామంలో పాత ఇనుపస్తంభాలు వుండటంవల్ల వర్షాకాలంలో షాక్ వచ్చే ప్రమాదాలు ఉన్నాయన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## అభయ ఫౌండేషన్ సహకారంతో షెడ్ నిర్మాణ పనులు : ఆర్డీఓ రఘునందన్‌గౌడ్


షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఆర్డీఓ రఘునందన్‌గౌడ్ తదితరులు

**తుర్కయాంజాల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఆర్టీవో కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం అభయ ఫౌండేషన్ సహకారంతో నిర్మిస్తున్న షెడ్ నిర్మాణ పనులకు శనివారం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ మాచర్ల రఘునందన్‌గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం రవాణా శాఖ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సుమారు 400 మంది కూర్చునే విధంగా అభయ ఫౌండేషన్ సహకారంతో షెడ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అభయ ఫౌండేషన్ సేవలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్ణాటకలో కొనసాగుతున్నాయని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద నిరుద్యోగులకు డ్రైవింగ్, కుట్టు మిషన్లు, బ్యూటిషన్ తదితర సేవలను కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీరామచంద్ర మూర్తి, ఏవో కృష్ణారావు, ఎంవిఐ లు గోవర్ధన్‌రెడ్డి, వాసుదేవరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారుతి మందిర్ ఫౌండర్ మెంబర్‌గా కనుమూరి


మెంబర్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న కనుమూరి సీతారామరాజు

**మలక్‌పేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:** దిల్‌సుక్‌నగర్ మారుతిమందిర్ దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్‌గా కనుమూరి సీతారామరాజు నియమితులయ్యారు ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నియామకపుత్రను జారీ చేయగా సహాయ కమిషనర్ ఏ.బాలాజీ పర్యవేక్షణలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్‌గా నియమితులైన సీతారామరాజుతో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతిమందిరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వివిఎస్‌వి సత్యనారాయణ, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఇందిరా సూపర్‌వైజర్ గోవర్ధన్, అర్చకులు ప్రహ్లాద్, అశోక్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ పాలిటెక్నిక్‌లో హరితహారం


రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ చేతన, డిసి శ్రీనివాసు, సిఐ గోవిందరెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోటి మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో హరితహారం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, డిసి శ్రీనివాస్, సిఐ గోవిందరెడ్డి, ఎస్ఐ మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పచ్చదనం పెంచేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఉప్పల్‌సర్కిల్‌లో భారీఎత్తున మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, యుబిడి మేనేజర్ నర్సింగ్‌రావు, సుష్మ, బాలు, బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, డా.బి.వి.చారి,ఎం.డి.ముస్తాక్, శ్రీధర్, రాజు,నరసింహా పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణకు హరితహారం : ఎమ్మెల్సీ బొగ్గారపు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ కోటి మొక్కల నాటే కార్యక్రమంలో మేముసైతమని శనివారం న్యూమారుతినగర్ కాలనీలో మొక్కలునాటే కార్యక్రమానికి న్యూమారుతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సరూర్ నగర్ సర్కిల్, హార్టికల్చర్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్, నాయకులు బొగ్గారపు వరుణ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కొత్తపేట అధ్యక్షుడు డాక్టర్ బి.విజయరంగ, కాలనీ అధ్యక్షులు నోముల కృష్ణమూర్తి, రేపల్లి ప్రభాకర్, బసవరాజు, తిరుమల్‌రెడ్డి, సురేష్, పాలాది మురళి తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో కోటి వృక్షార్చన హరితహారం


మొక్కలు నాటుతున్న మేయర్ పారిజాత తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ మర్రి లక్ష్మమ్మ వెంచర్‌లో హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కమీషనర్ బడుగు సుమన్‌రావు, కార్పొరేటర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్లు తోట శ్రీధర్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, డిఇఇ జ్యోతి, ఎఇఇ వినీల్‌గౌడ్, మేనేజర్ నాగేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం : టి.ఎస్.డబ్లు.ఆర్.ఇ.ఐ స్టాఫ్ అసోసియేషన్


కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న స్టాఫ్ అసోసియేషన్ నాయకులు

**సైదాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** సాంఘీక సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను క్రమబద్దీకరించానికి ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్టాఫ్ అసోసియేషన్ 1124/86 సంఘం ఆధ్వర ్యంలో నకిరేకల్ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షుడు వి.వి.కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రభుదాస్, రాష్ట్ర కోశాధికారి ఎస్.శశిధర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు (6వ జోన్ ఇంచార్జి) గుండమాల మధుకర్, రాష్ట్ర కార్యదర్శులు నగేష్, అజిత్, సుగుణ, ఉపాధ్యాయులు పసల ప్రవీణ్, ఎన్.విమల తదితరులు పాల్గొన్నారు.

## పేద వదువుకు ఉప్పల ఫౌండేషన్ చేయూత

**ఎల్.బి.నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబానికి చెందిన వధువుకు ఉప్పలఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తె, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఇందిరాపార్క్ బండమైసమ్మనగర్‌కి చెందిన పుష్ప వివాహం కోసం నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్‌గుప్త క్యాంప్ కార్యాలయంలో వారికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా పుస్తె మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పెళ్లి కూతురు, వారి కుటుంబ సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా

**ఎల్.బి.నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం భారాస ప్రభుత్వమేనని నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి మరింత కృషిచేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్‌పరిధిలోని దివ్యాంగులకు అదనంగా మంజూరైన వెయ్యి రూపాయల ఆసరా పెన్షన్ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో దివ్యాంగులకోసం అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, ఇటీవల రూ.3016 ఉన్న దివ్యాంగుల పింఛన్ రూ.4016కు పెంచడం హర్షణీయమన్నారు. డబల్ బెడ్ రూమ్‌లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్, ప్రభుత్వ పథకాలను అర్హులైన దివ్యాంగులు వినియోగించుకోవాలని, నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్క దివ్యాంగులకు డబల్‌బెడ్‌రూమ్ ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. పథకాలలో దివ్యాంగులకు ఇచ్చిన తరువాతనే మిగతావారికి అందజేయాలని అధికారులకు సూచించారు. గతంలో దళిత బంధుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు దళితబంధు ఇప్పిస్తామని హామీ నిచ్చారు. నామినేటెడ్ పోస్టుల్లో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరాపు దయానంద్‌గుప్తా, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, సత్యంచారి, చిరంజీవి, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహాగుప్తా, నరేష్, అధికారులు విక్రాంత్‌రెడ్డి, బలరాం, అశ్వినికుమారి పాల్గొన్నారు.

## చేవెళ్ళ కాంగ్రెస్ సభకు తరలిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పాల్గొన్న ప్రతిష్టాత్మక చేవెళ్ళ ప్రజాగర్జన ఎస్సీ,ఎస్టీ డిక్లకేషన్ సభకు మహేశ్వరం నియోజకవర్గంనుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె మల్లాపూర్‌లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంవద్ద జెండాఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు బాల్‌నింగని జంగయ్య, అమృతానాయుడు, తూళ్ళ నరహరిగౌడ్, యెలకొండ శ్రీధర్‌రెడ్డి, సుభాన్ యాదవ్, తూళ్ళ సునీత, మౌనిక దర్శన్‌రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్ళారు.

**కొత్త మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో...** కెఎంఆర్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు, కొత్త మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చేవెళ్ళ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రజా గర్జన సభకు తరలివెళ్ళారు. నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల ర్యాలీని మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. సభకు తరలి వెళ్ళిన వారిలో కాకి ఈశ్వర్ ముదిరాజ్, చిక్కుళ్ళ శివప్రసాద్‌లతో పాటు పలువురు ఉన్నారు.

## అనాథ బాలికలకు సీనియర్ సిటిజన్‌ల చేయూత

**ఉప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** అభ్యుదయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో శనివారం కల్యాణపురిలో ఆనాథ విద్యార్థులకు చేయూత అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మటం బుచ్చయ్య, కార్యదర్శి శ్యాం ప్రసాద్, విజయ్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో అమన్ వేదిక అనాథ బాలికలకు నోటుపుస్తకాలు, శానిటరీ పాడ్స్ తదితర వస్తువులు అందజేశారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 29న లక్ష్మి హయగ్రీవస్వామి వార్షికోత్సవాలు


బిఎల్ఆర్‌కు ఆలయం వార్షికోత్సవ పత్రిక అందజేస్తున్న వీరారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఉప్పల్ నల్ల చెరువు కట్ట సమీపంలో శ్రీ లక్ష్మిహయగ్రీవస్వామి ప్రథమ వార్షికోత్స వాలు ఈనెల 29 నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ సల్ల వీరారెడ్డి, సుధీర్‌రెడ్డి, గడ్డం పాపిరెడ్డిలు తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రథమ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను బిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మి హయగ్రీవస్వామి వార్షికోత్స వం సందర్భంగా ఆలయంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 29న శ్రీ లక్ష్మి గణపతిపూజ, గోపూజ, పుణ్యాహావచనం, అష్టగణపతి ఆరాధన, దేవి చండీయాగం, మూలమంత్ర అనుస్టానము,చతుర్వేదారములు, మంగళహారతి, మంత్రపుష్పం, తీరప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. ఈనెల 30వ తేదిన స్థాపిత దేవత యంత్ర మంత్ర అనుష్టానము, బలిదేవత, పూర్ణాహుతి, అష్టోత్తర కళశాలతో కుంభాభిషేకం, లక్ష్మి హయగ్రీవస్వామి ధృవకల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు విధిగా హాజరుకావాలని కోరారు.

## శివాలయ నూతన కమిటి ఎన్నికకు ఏర్పాట్లు

**ఉప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** చిలుకానగర్ శివాలయం కమిటిని త్వరలోనే ఎన్నుకుంటామని ఆలయ కమిటి నేతలు జెల్లి మోహన్, గుడి మధుసూధన్ రెడ్డి, మొట్టె రమేష్, పున్నంరాజ్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, పాల్వంచ విఠల్, పల్లె నర్సింగ్‌రావు, కుమ్మరి సాయిలు,ఆర్.బలరాం, కొంపల్లి రాజు, మొట్టె విజయ్, రాములు, సంఘిస్వామి, వెంకట్‌రెడ్డి, గోనె అంజయ్య, అంబటి జగదీష్, గోనె శ్రీకాంత్, తెలంగాణ సంపత్‌లు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయ అభివృద్ది చేయాలని గతంలో నిర్ణయించామని, వేద పండితులు, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించాలని కోరారు. త్వరలోనే ఆలయ నూతన కమిటిని ఎన్నుకుంటామని తెలిపారు.

## ఆశా కార్మికులకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని వినతి పత్రం : ఆశా వర్కర్లు


వినతి ప త్రం అందిస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు వాసంతి

**నేరెడ్‌మెట్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు రూ. 18వేల వేతనంతో పాటు ప్రమాదవశాత్తు, సాధారణ మరణం చెందితే రూ.25లక్షలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ శనివారం సీఐటియూ ఆధ్వర్యంలో తెలంగాణ ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు వాసంతి మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా కార్మికులకు రూ. 18వేల వేతనంతోపాటు ఇ.ఎస్.ఐ, పీఎఫ్‌తోపాటు పని భారం తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్మికుల సంఘం సభ్యులు రాధా సంతోషి, హేమలత, స్వప్న, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు


మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రవణ రవళి నృత్యోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక కౌతం, కృష్ణశబ్దం, జతిస్వరం, చక్కని తల్లి, ఆనంద నర్తనం, కాల బైరవాష్టకం,ముద్దుగారే యశోధ, మహాగణపతిమ్, పలుకే బంగారమయేనా, తదితర అంశాలను నాట్య గురువు రమాదేవి, రాధిక, అనుధీప్తి, రామలక్ష్మి, రజిత శిష్య బృందం ప్రదర్శించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వాహకులు తెలిపారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు: యెల్మేటి అమరేందర్‌రెడ్డి


కాంగ్రెస్ సభకు తరలివెళ్తున్న టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** తెలంగాణ రా ష్ట్రంలో కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేవెళ్ళలో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన దళిత, గిరిజన డిక్లరేషన్ ప్రజా గర్జన సభకు మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని వైఎఆర్ గార్డెన్స్ నుండి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్న ఈ సభకు తరలివెళ్ళడానికి ఏర్పాటు చేసిన ర్యాలీని అమరేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ భారత్ జోడో యాత్ర, కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత నుండి తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకుందన్నారు. వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్, జల్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు హమీద్ బామ్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అఫ్జల్, పార్టీ నాయకులు వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, రామస్వామి, సుల్తాన్ మీర్జా, నన్ను నాయక్‌తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తలివెళ్ళారు.

## పంపిణీ చేయకుండానే శిథిలావస్థలో మల్లాపూర్ డబుల్ బెడ్ రూం ఇళ్ళు

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** పేదలకోసం మల్లాపూర్‌లో కొన్ని సంవత్సరాలక్రితం ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం పూర్తి కాకుండానే శిథిలావస్థలోకి చేరుతున్నాయని బిజెవైఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి తదితర ఎన్నికల హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ సర్కార్ విఫలమైందని ఆరోపిస్తూ బిజెపి నాయకులు శనివారం మల్లాపూర్‌లోని డబుల్ బెడ్ రూం ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేళ్లు గడుస్తున్నా ఇళ్ళను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, బిఆర్ఎస్ నేతల మాటలకు, చేతలకు పొంతన లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, మంత్రి మహేష్‌ముదిరాజ్, శ్రవణ్ కుమార్, చిత్రం శ్రీనివాస్, నిమ్మల రవికాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఆలయంలో ఆర్ఎల్ఆర్ పూజలు

**నాచారం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మల్లాపూర్ కురుమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీరప్పమహాకాళి విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాఅభివృద్దికి తనవంతు సహాయ సహకా రాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## సిర్లాహిల్స్‌లో ఉచిత వైద్య శిబిరం

**సరూర్‌నగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 27వ డివిజన్ సిర్లాహిల్స్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్‌రాజ్, కాలనీ అధ్యక్షుడు రుద్ర వెంకటేశ్, ఎర్రగడ్డ రమేష్, చందు, వెంకటయ్య, రాజు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో వైద్యులు స్థానిక ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

## మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్‌కు సంఘిరెడ్డి దరఖాస్తు


దరఖాస్తు అందజేస్తున్న సంఘిరెడ్డి

**మలక్‌పేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:** దిల్‌సుక్‌నగర్ మారుతి మందిర్ ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్‌గా కనుమూరి సీతారామరాజు నియమితులయ్యారు ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నియామకపుత్రను జారీ చేయగా సహాయ కమిషనర్ ఏ.బాలాజీ పర్యవేక్షణలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్‌గా నియమితులైన సీతారామరాజుతో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతిమందిరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వివిఎస్‌వి సత్యనారాయణ, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఇందిరా సూపర్‌వైజర్ గోవర్ధన్, అర్చకులు ప్రహ్లాద్, అశోక్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యభారతిలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

**రామంతాపూర్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** రామంతాపూర్ చైతన్యభారతి స్కూల్‌లో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ బండారుశ్రీవాణి, సినీడైరెక్టర్ కె.గోపాల్‌రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ పి.వి.రామనర్సయ్య, ప్రధానోపాధ్యాయుడు పి.లలిత, ప్రిన్సిపల్ కె.రాజేందర్‌రెడ్డి, ఇంచార్జీ కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ఎంతో రాణిస్తున్నారని, విద్యార్థులకు తగు చేయూత అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇస్రో రూపొందించిన చంద్రయాన్ నమూనా, పల్లె జాతర, ఎటిఎం తదితర ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు కార్పొరేటర్ శ్రీవాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.